teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 90 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 7 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## కేసీఆర్‌తో హరీశ్‌రావు, కేటీఆర్ భేటీ

పార్టీ భవిష్యత్ వ్యూహాలపై చర్చించినట్టు సమాచారం



02



## ఇండియాతో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నా

భారత్, అమెరికా సంబంధాలపై డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

.. వివరాలు 2లో




## అన్ని రాష్ట్రాలు సీఈవోలతో భేటీకానున్న ఎన్నికల సంఘం

ఎస్ఐఆర్‌పై కీలక నిర్ణయం

ఓట్ చోరీ అంశంలో ప్రతిపక్షాలు ఈసీపై తీవ్ర ఆరోపణలు

.. వివరాలు 2లో





## డ్రగ్స్ తయారీ కేంద్రం

# గుట్టు రట్టు

పేరుకు లాబొరేటరీ.. లోపల తయారు చేస్తున్నది మాత్రం డ్రగ్స్. ఈ కర్మాగారం చర్లపల్లి ఇండస్ట్రియల్ కారిడార్ లోకెమికల్ ఫ్యాక్టరీ కేంద్రంగా, ఎండీ (మె ఫెడ్రోన్) అనే మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నట్లు- గుర్తించారు.

**రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యం**

**తయారీకి వాడే 32 వేల లీ. మెటీరియల్ సీజ్**

04



## ప్రయాణికులకు టీజీఆర్టీసీ

# గుడ్ న్యూస్

**మరింత సౌకర్యం కల్పనకు స్మార్ట్ కార్డుల వ్యవస్థ**

**ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్న టీజీఆర్టీసీ**

**మహిళలకు కూడా స్మార్ట్‌కార్డుల జారీకి ఏర్పాట్లు**




02

## గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశం

**భేటీకి అధ్యక్షత వహించనున్న టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్**

**పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం**

హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రేపు గాంధీ భవన్ లో జరగనుంది. ఈ భేటీకి టీపీసీసీ చీఫ్ మహేఎశ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ



మిగతా 2 లో




## సెప్టెంబర్ 22 నుండి జీఎస్టీ రేటు తగ్గింపులు

**సామాన్యులకు ఉపశమనం.. వ్యాపారాలకు ప్రోత్సాహం**

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రారంభించిన వస్తువులు మరియు సేవల పన్ను సంస్కరణలు సెప్టెంబర్ 22 నుండి వినియోగదారుల రోజువారీ వినియోగ వస్తువుల శ్రేణిపై పన్ను రేట్లను తగ్గించడానికి సిద్ధంగా ఉన్నాయి. జీఎస్టీ కౌన్సిల్ పరోక్ష

మిగతా 2 లో



04

## ఆకస్మికంగా ట్యాంక్‌బండ్ వద్ద ప్రత్యక్షమైన సీఎం రేవంత్ రెడ్డి

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించిన సీఎం

## హైదరాబాద్ వ్యాప్తంగా సందడి వాతావరణం

ఎటు చూసినా వాహనాలు, గణపతులతో కోలాహలం

ట్రాఫిక్ ఆంక్షలతో మెట్రోను ఆశ్రస్తున్న ప్రయానికులు

04



## అస్వస్థతకు గురైన సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్

**అప్రమత్తమై అపోలోలో ఆసుపత్రికి తరలించిన సిబ్బంది**



హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం శ్రీశైలం నుంచి వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది. ఆయన్ను జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి

మిగతా 2 లో



## నాణ్యమైన చదువులు అందకుండా కుట్రలు

**సీఎం రేవంత్ వద్ద విద్యాశాఖ ఉండటంతో ఈ దుస్థితి**

**బీఆర్ఎస్‌నేత ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్ ఆరోపణలు**

హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన చేతిలో పెట్టుకుని విద్యార్థులకు నాణ్యమైన చదువులు అందకుండా కుట్రలు చేస్తున్నాడని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం

మిగతా 2 లో

## తెలంగాణ జాగృతిలో చేరికలు షురూ

**కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించిన కవిత**



హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ జాగృతిలో బీసీ నాయకులు చేరిక షురూ అయింది. శనివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2001 నుంచి కేసీఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో కలిసి నడిచిన జీహెచ్‌ఎంసీ మాజీ

మిగతా 2 లో



## కంట్రోల్ రూమ్ నుంచి నిమజ్జన ఏర్పాట్ల సమీక్ష

**ఏరియల్ వ్యూ ద్వారా నిమజ్జనాలను పరిశీలించాం**

**డీజీపీ డాక్టర్ జితేందర్**

.. వివరాలు 2లో

# డ్రగ్స్ తయారీ కేంద్రం గుట్టు రట్టు

మేడ్చల్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో భారీ డ్రగ్స్ తయారీ కేంద్రం గుట్టు రట్టయింది. మేడ్చల్ జిల్లాలో మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నిర్వహించిన ఆపరేషన్లో 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ లభ్యమయ్యాయి. ఒక కెమికల్ ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారీకి వాడే 32 వేల లీటర్ల రా మెటీరియల్ కూడా లభ్యమవ్వగా వాటిని సీజ్ చేశారు. బంగ్లాదేశ్ కు చెందిన మహిళ అరెస్ట్ అవ్వడంతో ఈ డ్రగ్స్ గుట్టు బయటపడగా మేడ్చల్ లో 13 మందిని అరెస్ట్ చేశారు. ఈ కెమికల్ ఫ్యాక్టరీ నుంచి పెద్దఎత్తున డ్రగ్స్ తయారీ అవుతుండగా వాటిని దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్నట్లు మహారాష్ట్ర పోలీసులు గుర్తించారు. ఎండీ, ఎక్స్టాసీ, మోలీ, ఎక్స్టీసీ పేర్లతో డ్రగ్స్ తయారీ చేస్తున్నట్లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. డ్రగ్స్ తయారు చేసేందుకు కావలసిన కాంపోనెంట్స్ భారీగా లభ్యమయ్యాయన్నారు. డ్రగ్స్ తయారీ చేస్తున్న కంపెనీని పోలీసులు సీజ్ చేశారు.



# సెప్టెంబర్ 22 నుండి జీఎస్టీ రేటు తగ్గింపులు

మొదటి పేజీ తరువాయి

పన్ను వ్యవస్థను 5 శాతం, 12 శాతం, 18 శాతం మరియు 28 శాతం అనే నాలుగు స్థాయిల నిర్మాణం నుండి 5 శాతం మరియు 18 శాతం రెండంచెల నిర్మాణంలోకి సరళీకరించింది. సామాన్యులపై దృష్టి సారించి జీఎస్టీ రేటు తగ్గింపు మరియు హేతుబద్ధీకరణ సెప్టెంబర్ 22 నుండి వినియోగదారులు మరియు వ్యాపారాలు పన్ను చెల్లించే విధానాన్ని పునర్నిర్మిస్తాయి. మందులు మరియు పాలు నుండి కార్లు, సబ్బులు మరియు ఐపిఎల్ టిక్కెట్ల వరకు, జీఎస్టీ కౌన్సిల్ యొక్క తాజా రేటు హేతుబద్ధీకరణ వినియోగదారులపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని భావిస్తున్నారు. పాల ఉత్పత్తులకు చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో, అనేక పాల ఉత్పత్తులను పన్నుల నుండి మినహాయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఐదు శాతం జీఎస్టీ రేటును ఆకర్షించిన పనీర్, చెన్నా మరియు అల్ట్రా హై టెంపరేచర్ మిల్క్ వంటి వస్తువులు ఇప్పుడు పన్ను రహితంగా ఉన్నాయి. దీని వలన ఈ ఉత్పత్తులు సరసమైన ధరలకు లభిస్తాయని నిర్ధారిస్తుంది. అంతేకాకుండా, వెన్న, నెయ్యి, జున్ను వంటి పాల నూనెలు గతంలో 12 శాతం జీఎస్టీ కలిగి ఉండగా, ఇప్పుడు వాటిని 5 శాతానికి తగ్గించారు. అదేవిధంగా, ఇనుము, ఉక్కు మరియు అల్యూమినియం పాల డబ్బాలను కూడా 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించారు. ఇంతలో, మొక్కల ఆధారిత పాల పానీయాలపై జీఎస్టీ ని 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన పాల ప్రత్యామ్నాయాలపై వినియోగదారులకు ఉపశమనం లభిస్తుంది.

# అస్వస్థతకు గురైన సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్

మొదటి పేజీ తరువాయి

తరలించారు. విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులంతా ఆసుపత్రికి వచ్చి పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. కాగా, ప్రవీణ్ సూద్ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై దర్యాప్తు చేయడానికి వచ్చినట్లు వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. శుక్రవారం నగరానికి చేరుకున్న ఆయన హైదరాబాద్ జోన్ సీబీఐ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 1న కేంద్రానికి అధికారికంగా లేఖ రాసింది. ఈ పరిణామం జరిగిన వెంటనే సీబీఐ డైరెక్టర్ స్వయంగా హైదరాబాద్‌కు రావడం హాట్ టాపిక్‌గా మారింది.

# కంట్రోల్ రూమ్ నుంచి నిమజ్జన ఏర్పాట్ల సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ విగ్రహాల నిమజ్జనాలు ప్రశాంతంగా జరుగుతున్నాయని డీజీపీ డాక్టర్ జితేందర్ తెలిపారు. డీజీపీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి శనివారం నిమజ్జన ఏర్పాట్లను సమీక్షించారు. అడిషినల్ డీజీపీ లా అండ్ ఆర్డర్ మహేష్ ఎం. భగవత్, ఐజీపీ పీ అండ్ ఎల్.ఎం. రమేష్, ఏఐజీ లా అండ్ ఆర్డర్ రమణ కుమార్, ఇతర అధికారులు సమీక్షలో నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌తో పాటు అనేక జిల్లాల్లో నిమజ్జనాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే విస్తృత భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, సీనియర్ అధికారులు వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని డీజీపీ తెలియజేశారు. ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహ నిమజ్జనం మధ్యాహ్నం 2 గంటలకు ముందే పూర్తయిందని, నెక్లెస్ రోడ్ హుస్సేన్ సాగర్ వద్ద పెద్ద ఎత్తున నిమజ్జనాలు షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఇతర జిల్లాలు, టీజీఎస్పీ బెటాలియన్లు, ఎడీఆర్ ఎఫ్, అటవీ, ఎక్సైజ్, ఆర్‌పీఎఫ్ వంటి ఇతర విభాగాల నుంచి అదనపు పోలీసు సిబ్బందిని రప్పించామని డాక్టర్ జితేందర్ తెలిపారు. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్లతో పాటు అన్ని కమిషనరేట్లు జిల్లాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు ఏరియల్ సర్వే చేస్తూన్నట్లు తెలిపారు. డీజీపీ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ అలాగే బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తునట్లు తెలిపారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ఏరియల్ వ్యూ ద్వారా హైదరాబాద్ నగరంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ , జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందనలతో పర్యవేక్షించినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలను సమయానుసారం పూర్తి చేసి, పోలీసులు సూచిస్తున్న భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అందరూ సహకరించాలని డీజీపీ కోరారు.



# ప్రయాణికులకు టీజీఆర్టీసీ గుడ్ న్యూస్

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రయాణికులకు టీజీఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించడానికి స్మార్ట్ కార్డుల వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం విద్యార్థుల బస్ పాస్‌లను స్మార్ట్‌కార్డులుగా మార్చే ప్రణాళికపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే, మహాలక్ష్మి పథకంలో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలకు కూడా స్మార్ట్‌కార్డులు జారీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేసిన స్మార్ట్‌కార్డ్ విధానాలను పరిశీలించి, తెలంగాణకు అనుకూలంగా ఉండే విధంగా కొత్త విధానం రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.




**రీఛార్జ్, రీన్యూవల్ ఇప్పుడు మొబైల్ ద్వారా**

ప్రస్తుతం బస్‌పాస్ రీన్యూవల్ చేయాలంటే, ప్రయాణికులు కౌంటర్ల వద్దకు వెళ్లి లైన్ లో నిలబడి మాన్యువల్ గా ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. కానీ ఈ స్మార్ట్‌కార్డులు ప్రవేశపెట్టబడితే, రీఛార్జ్ చేయడం లేదా రీన్యూవల్ చేసుకోవడం మొబైల్ ఫోన్ల ద్వారా సులభం అవుతుంది. మహాలక్ష్మి పథకంలో మహిళలు ప్రయాణించేటప్పుడు ఆధార్ కార్డు చూపించాల్సిన అవసరం ఉండదు, కేవలం స్మార్ట్‌కార్డును చూపించి వారు సౌకర్యంగా ప్రయాణించగలరు. ఈ విధానం, ప్రయాణికుల సమయాన్ని ఆదా చేస్తూ, సౌకర్యాన్ని పెంచేలా రూపొందించబడింది. రూట్ డేటా సేకరణతో ఆర్టీసీకి లాభం స్మార్ట్‌కార్డుల ద్వారా ఆర్టీసీకి కూడా అనేక లాభాలు ఉన్నాయి. ఏ రూట్‌లో ఎంతమంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారు, ఎవరెవరు ఎన్ని సార్లు బస్సు ఎక్కారు వంటి డేటాను సులభంగా సేకరించడం సాధ్యం అవుతుంది. ఈ సమాచారం ఆధారంగా రూట్లను సక్రమంగా నిర్వహించడం, రద్దీగా ఉండే మార్గాల్లో అదనపు బస్సులు ఏర్పాటు చేయడం సులభం అవుతుంది. దీనివల్ల ప్రయాణికులకు మరింత సమయం కలిరావడమే కాకుండా, సౌకర్యంగా బస్ సేవలు అందించవచ్చు.

**ఇతర రాష్ట్రాల్లో విజయవంతం**

ప్రస్తుతం స్మార్ట్‌కార్డ్ విధానం ఇతర రాష్ట్రాల్లో కూడా విజయవంతంగా కొనసాగుతుంది. ఆ విధానంలో ప్రయాణికులు రీపీట్ పాస్‌లు, రీఛార్జ్, ట్రాన్సాక్షన్లను సులభంగా చేస్తున్నారు. తెలంగాణలో కూడా ఈ విధానం ప్రారంభమైన వెంటనే, ప్రయాణికులు దాని సౌకర్యాలను నేరుగా అనుభవించే అదృష్టం కలుగుతుంది. విద్యార్థులు, మహిళలు, సాధారణ ప్రయాణికులు అందరు సౌకర్యంగా బస్సు ప్రయాణం చేయనున్నారు.

స్మార్ట్‌కార్డుల వ్యవస్థ ప్రవేశపెట్టడం తెలంగాణ ఆర్టీసీకి మాత్రమే కాదు, రాష్ట్రంలోని ప్రతి ప్రయాణికుడికి కొత్త అనుభవాన్ని అందించనుంది. ఈ కొత్త విధానం, అందరికీ ఆధునిక, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందని అధికారులు పేర్కొన్నారు. స్మార్ట్‌కార్డుల ప్రవేశంతో ప్రయాణం మరింత సులభం అవుతుంది. ఈ మార్పులు విద్యార్థులు, మహిళలు, సాధారణ ప్రయాణికుల జీవితాలను మరింత సౌకర్యవంతంగా మార్చేలా అమలుకానుంది.

# తెలంగాణ జాగృతిలో చేరికలు షురూ

మొదటి పేజీ తరువాయి



కార్పొరేటర్ గోపు సదానందం, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, అరె కటిక సంఘం సురేందర్ తమ అనుచరులతో కలిసి జాగృతిలో చేరారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషిని గుర్తించే తాము జాగృతిలో చేరుతున్నామని వారు ప్రకటించారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని వారు పేర్కొన్నారు.

**రిజర్వేషన్ల సాధన కోసం సమాలోచనలు**

42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పలువురు బీసీ సంఘాల నాయకులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. శనివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో వివిధ బీసీ సంఘాల నాయకులతో ఆమె సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయకుండానే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ఉందని అదే జరిగితే ఈ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ జాగృతి, బీసీ సమాజం ఒత్తిడికి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లులు పాస్ చేసిందే తప్ప వాటికి రాష్ట్రపతి ఆమోదం కోసం చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షం తీసుకెళ్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. కేంద్రం వద్ద బిల్లులు పెండింగ్ లో ఉండగానే రాష్ట్ర కేబినెట్ రిజర్వేషన్ల పెంపునకు చట్ట సవరణ చేస్తున్నట్టుగా ప్రకటించి ఆ ప్రతిపాదనలు గవర్నర్ కు పంపిందన్నారు. అటు కేంద్రం, ఇటు గవర్నర్ ను కలిసి రిజర్వేషన్లు సాధించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కనీస ప్రయత్నాలు చేయలేదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను, కేంద్రం, కేబినెట్ తీర్మానాన్ని గవర్నర్ తొక్కిపెట్టినా న్యాయపోరాటం చేసి ఒత్తిడి తెచ్చే ప్రయత్నమేది చేయలేదన్నారు. బీసీలను మభ్యపెట్టేందుకు ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చట్ట సవరణ పేరుతో మళ్లీ మోసపూరిత రాజకీయాలకు తెరతీసిందన్నారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రిజర్వేషన్ల సాధన కోసం బీసీ నాయకులు, వివిధ కులాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

# నాణ్యమైన చదువులు అందకుండా కుట్రలు

మొదటి పేజీ తరువాయి

చేశారు. శనివారం ఎక్స్‌వేదిక స్పందిస్తూ తెలంగాణలో విద్యా వ్యవస్థ అథః పాతాళంలోకి పోతుందని, సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీల్లో ఇప్పటికీ పాఠ్య పుస్తకాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఇప్పటికి మూడు నెలలైనా చాలా కాలేజీల్లో ఇప్పటికీ పుస్తకాలు రాలేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇందుకోసమే విద్యాశాఖను తమరి దగ్గరనే పెట్టుకున్నారా, మీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి దిశగా దూసుకుపోవడం లేదని విమర్శించారు. అగాథంలోకి తెలంగాణ పోతుందని ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి మేల్కొని విద్యాశాఖకు మంత్రిని పెట్టి పేదలకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని కోరారు.

# ఇండియాతో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నా

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): భారత్, అమెరికా సంబంధాలపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియాతో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం ఎంతో ప్రత్యేకమైందని కొనియాడారు. వైట్ హౌస్‌లో ట్రంప్ తాజాగా మీడియాతో మాట్లాడారు. భారత్‌తో సంబంధాల విషయంపై ప్రశ్నించగా ట్రంప్ స్పందిస్తూ పీఎం మోడీ గొప్ప ప్రధాని అని ఆయనతో ఎల్లప్పుడూ స్నేహంగానే ఉంటానని స్పష్టం చేశారు. ఇండియాతో సంబంధాలను పునరుద్ధరించడానికి తాను ఎప్పటికీ రెడీ ఉంటానని తెలిపారు. అయితే ప్రస్తుత సమయంలో మోడీ చేస్తున్నది తనకు నచ్చడం లేదని చెప్పారు. ప్రపంచ భాగస్వాముల మధ్య విభేదాలు సహజమేనని, ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉద్రిక్తతలు తాత్కాలికమేనని అవి ఇరు దేశాల సంబంధాలను బలహీనపర్చలేవని స్పష్టం చేశారు. భారత్ సహా ఇతర దేశాలతో వాణిజ్యంపై చర్చలు జరుగుతున్నాయని, సవాళ్లు ఉన్నప్పటికీ ప్రయోజనకరమైన ఒప్పందాలకు కుదర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. కాగా, భారత్, రష్యాలకు తాము దూరమయ్యామని చెప్పిన కాసేపటికే ట్రంప్ మాట మార్చడం గమనార్హం.



**ట్రంప్ ఆలోచనలను అభినందిస్తున్నా: మోడీ**

ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందించారు. భారత్, అమెరికా సంబంధాలపై ట్రంప్ ఆలోచనలను అభినందిస్తున్నానని తెలిపారు. ఆయనకు పూర్తి మద్దతిస్తున్నాట్టు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. అధ్యక్షుడు ట్రంప్ భావాలను, ఇరు దేశాల భాగస్వామ్యంపై అంచనాను ఎంతో అభినందిస్తున్నాం. మేము అతనికి పూర్తిగా మద్దతు ఇస్తాం. భారత్ అమెరికాలు ఎంతో సానుకూల, దార్శనిక సమగ్ర, ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి అని పేర్కొన్నారు.

# అన్ని రాష్ట్రాలు సీఈవోలతో భేటీకానున్న ఈసీ

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): బిహార్ లో అనర్హులు, నకిలీ ఓటర్లతో పాటు విదేశీయులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ప్రక్రియపై రాజకీయ పక్షాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 10న అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారులు (సీఈవో)లతో ఈసీ భేటీ కాబోతున్నది. ఇది రెగ్యులర్ మీటింగ్ అని ఈ సమావేశంలో ఎస్ఐఆర్ తో పాటు గత సమావేశాల మాదిరిగానే అన్ని అంశాలపై చర్చించబోతున్నట్లు ఈసీ వర్గాలు వెల్లడించాయి.

**ఎస్ఐఆర్ పై కీలక నిర్ణయం!**

ఓట్ చోరీ అంశంలో ప్రతిపక్షాలు ఈసీపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ఈసీ- బీజేపీ కుమ్మక్కై ఎన్నికల ప్రక్రియను చోరీ చేస్తోందని రాహుల్ గాంధీ నేరుగా ఎటాక్ చేస్తున్నారు. బిహార్ లో ఎస్ఐఆర్ కూడా ఇందులో భాగమేనని వాదిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను ఖండించిన ఈసీ బిహార్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపడుతోంది. అయితే ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ చేపట్టాలని గత జూలైలోనే ఈసీ నిర్ణయం తీసుకుంది. తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన జరగబోయే సమావేశంలో ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు చర్చ జరుగుతోంది.

# గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశం

మొదటి పేజీ తరువాయి

వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల ఛైర్మన్ లు, కార్పొరేషన్ చైర్మన్ లు, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ కోసం వేసిన కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొననున్నారు. ఈ భేటీలో తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత అంశాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశం నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

# కేసీఆర్‌తో హరీశ్‌రావు, కేటీఆర్ భేటీ



హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ తో మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ భేటీ అయ్యారు. శనివారం ఎర్రవల్లి వ్యవసాయ క్షే త్రంలో ఈ భేటీ జరిగింది. సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు కూడా పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామాలు, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై చర్చించినట్టు సమాచారం. ఈ సమావేశానికి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిన కూడా పిలవడంతో కవిత ఆరోపణల మీదే చర్చిస్తున్నారనే అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఈ సమావేశంలో కేటీఆర్ ఉదయం నుంచి ఉండగా, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు వరుసగా కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కాస్త ఆలస్యంగా ఫామ్‌హౌస్ చేరుకున్నారు. తెల్లవారుజామునే ఆయన లండన్ నుంచి హైదరాబాద్ వచ్చారు. కవిత చేసిన ఆరోపణలపై ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. సంతోష్ రావుతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డారని మోకిలా వద్ద రూ.750కోట్ల విల్లా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో పోచంపల్లిని కూడా ఫామ్‌హౌస్ కు పిలిపించడం ఆసక్తికరంగా మారింది. కాళేశ్వ రం అంశంపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. కవిత సొంత పార్టీ పెట్టే అవకాశాలపై కూడా చర్చించినట్టు ప్రచారం జరుగుతోంది. కవిత పార్టీ పెడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది.

